
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 241 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.29.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## అంగన్వాడీ చిన్నారులకు తొలిముద్ద




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అంగన్వాడీ చిన్నారులకు ఇక నుంచి రెడీ టూ కుక్‌ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్‌ఫాస్ట్‌గా రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీలో అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని వ్యాఖ్యానించారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, విద్య, సాగునీరు, వ్యవసాయాభివద్ధికి దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రత ఉన్నప్పటికీ, పౌష్టికాహారం అందడం లేదన్నారు.

అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందించే బాధ్యత తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని మంచి ప్రణాళికలు చేసినా అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమేనని చెప్పారు. అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని చెప్పారు. అంగన్వాడీల్లో చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నదని తెలిపారు. 'మీ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామ'ని సీఎం అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఆరేండ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని చెప్పారు. పోష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని వివరించారు. భవిష్యత్‌లో అవే అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లకు సీఎం మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అనితా రామచంద్రన్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పేరిట రూ.లక్షన్నర కోట్ల అవినీతి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో తన స్కాంలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన సందర్భంలో కూడా ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణి ప్రదర్శించారన్నారు. రేవంత్‌రెడ్డికి బెదిరింపులు అలవాటైపోయాయనీ, అలాంటి బెదిరింపులకు బీఆర్‌ఎస్ ఎప్పటికీ భయపడదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న అవినీతిపై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ఒక్క రూపాయి లేదని చెప్పే సీఎం, తన అవినీతి సొమ్ము కోసం మూసీ పేరిట రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించడం దారుణమని తప్పుపట్టారు.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో రూపొందించిన సమగ్ర ప్రణాళికను పక్కన పెట్టి, భారీ అంచనాలతో అవినీతి కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం మూసీ నదిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసిందనీ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని మూసీలోకి పంపించే ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇండ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఒకవైపు మూసీ ఒడ్డున ఉన్న ఇండ్లు చట్ట విరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. అవినీతిని తాను ప్రశ్నిస్తే "శివతాండవం చేస్తాను" అంటూ సీఎం మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రం "పిచ్చోడి చేతిలో రాయి" లాగా మారిందనీ, అభయహస్తం పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి రెండున్నరేండ్ల నుంచి మోసం చేస్తున్నారని దుఉయ్యబట్టారు. మూసీ ప్రాజెక్టుపై అసలు ప్రణాళికలు లేకుండా, డీపీఆర్ కూడా సిద్ధం చేయకుండా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇండ్లు కూల్చకుండా, భూములు స్వాధీనం చేసుకోకుండా శాస్త్రీయ పద్ధతిలో మూసీ శుద్ధి చేస్తే బీఆర్‌ఎస్ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. ఏప్రిల్ మెదటివారంలో మేధావులు, పర్యావరణ నిపుణుల తో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ఏప్రిల్ 14 వరకు ప్రతీ కాలేజీ, బస్తీలో ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, లేకపోతే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలాది మందితో వెళ్లి తాళాలు బద్దలుకొట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## 15 వేల అంగన్వాడీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 15 వేల అంగన్వాడీ పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ఆ శాఖ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ తుది దశకు చేరుకుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడి కేంద్రాలను అప్‌గ్రేడ్ చేసి, వారికి రూ.13,650 వేతనం చెల్లిస్తున్నామన్నారు. అలాగే మహిళా సంఘాలను రూ.57 కోట్లను రుణాలుగా చెల్లించామనీ, అందులో రూ.13 వేల కోట్ల వడ్డీ మాఫీ కూడా ఉందని వివరించారు. వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఏప్రిల్1 నుంచి 15వరకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామనీ, ఇందు కోసం రూ.200 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12,80 కోట్లు రాష్ట్రానికి రాగా, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.611 కోట్లు, 2025-26 ఏడాదికి రూ.400 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల చేశామని తెలిపారు. కల్యాణ లక్ష్మీ అమలుకు నిధుల కొరత లేదన్నారు. ఈ ఆర్థిక సంత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రూ.5,486 కోట్లు విడుదల చేయగా, అందులో రూ.3,484 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అకారణంగా ఏ ఒక్కరికీ పింఛన్లు ఆపలేదనీ, మరణించిన వారికి, రెండు పింఛన్లు తీసుకుంటున్న వారిని అనర్హులుగా గుర్తించి నిలిపివేశామని మంత్రి చెప్పారు. తామ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు లక్ష మందికి కొత్త పింఛన్లు మంజూరు చేశామన్నారు.

వచ్చే ఏడాది రెండు లక్షల మందికి ఇవ్వాలని బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. మహిళల పట్ల సమాజ ఆలోచనాదృక్పథం మారాల్సి ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీ తీసుకొస్తుందని తెలిపారు. తాను నిత్య విద్యార్థిననీ, పొరపాట్లు జరిగితే సరిదిద్దుకొని ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. హోం, రవాణా, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశ, వికలాంగుల సంక్షేమం పద్దులకు సభ ఆమోదం తెలిపినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇందన, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గృహనిర్మాణం, మంత్రి శ్రీధర్‌బాబు ఐటీ, పరిశ్రమల శాఖ పద్దులను సభలో ప్రతిపాదించారు.

బీఆర్‌ఎస్ సభ్యుల వాకౌట్

మహిళలకు తులంబంగారం పథకాన్ని అమలు చేయకపోవడం, పింఛన్లు పెంచకపోవడానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్టు బీఆర్‌ఎస్ సభ్యులు సునితా లక్ష్మారెడ్డి ప్రకటించారు. ఈ దశలో శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు జోక్యం చేసుకున్నారు. ఒక వైపు శాసనసభను మరో 15 రోజులు నడపాలని కొరుతూనే మాటిమాటికి ఎందుకు సభనుంచి వాకౌట్ చేస్తున్నారని ప్రశ్నించారు. సభా మర్యాదను పాటిస్తూ తీర్మానాన్ని అమోదించాలని కోరారు. మంత్రి మాటలు పట్టించుకోకుండా బీఆర్‌ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## యుద్ధ ప్రాతిపదికన 'భూదాన్' అభివృద్ధి పనులు



ఖమ్మం.అమృత్ తెలంగాణ:'పేదోళ్లకు న్యాయం చేయండి.. ఏ రాష్ట్రం వారైనా, ఎక్కడి నుంచి వచ్చినా వారికి ఇల్లు ఇవ్వండి.. గతంలో పదేండ్ల కాలంలో వాళ్లని పీల్చి పిప్పి చేశారు. ఇకమీదటైనా వారికి న్యాయం జరిగేలా చూడాలి..' అని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌలిక వసతుల కల్పన చర్యలను శనివారం పరిశీలించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు, రోడ్లనిర్మాణం, విద్యుత్ సౌకర్యం, ఇండ్ల నిర్మాణం.. తదితర పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారికి తగు సూచనలు ఇచ్చారు.

'ఎక్కడా సమస్య రాకూడదు.. పేదో ళ్లను ఇబ్బంది పెట్టొద్దు.. ఎవరైనా దొంగతనంగా దూరాలని ప్రయత్నించినా వదలొద్దు. పేదోళ్లు కూలీనాలి చేసుకొని బతకడానికి వచ్చారు. అలాంటి వారికి న్యాయం చేయండి. ఏదో ఒక సంఘం పేరు పెట్టుకొని ఈ పదేండ్లు వారిని పీల్చిపిప్పి చేశారు. వాళ్ల కష్టమంతా తిన్నారు. అప్పుడు ఎవరైతే ఇక్కడి పేదలను దోచుకున్నారో ఇప్పుడు వాళ్లే ఇక్కడ జరుగుతున్న పనులను ఆపాలని మళ్లీ కోర్టుకు వెళ్లారు. కోర్టు వారికి సరైన బుద్ధి చెప్పింది. కలెక్టర్ ఎవరినైతే అర్హులుగా నిర్ధారించారో.. వారికి స్థలాలు కేటాయించి, మౌలిక వసతులు కల్పించమని ఆదేశించింది. సంఘాల నుంచి ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే పోలీసులు చూసుకుంటారు. అధికారులు మాత్రం వసతుల కల్పనపై దృష్టి పెట్టండి. ఇప్పటికే లేఅవుట్ అయింది కాబట్టి లబ్ధిదారులు ఇండ్లు కట్టే లోపు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి. తాగునీటి పైప్ లైన్లు వేయాలి. వర్షాకాలం వెళ్లాక సీసీ రోడ్లు నిర్మించాలి' అని మంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోనే అన్ని పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ మ్యాప్ ద్వారా వివరిస్తూ కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల పనులు పూర్తి అయ్యాయని, వాటర్ ట్యాంక్ నుంచి ఇంటింటికీ తాగునీటి పైప్‌లైన్ అనుసంధానం జరిగిందని తెలిపారు. అలాగే అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. మంత్రి వెంట అదనపు కలెక్టర్ పినిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంతరావు, ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ యాకూబ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు డి.జయచందర్, సైదులు, నాయకులు మిక్కిలినేని నరేందర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## బుద్ధవనంలో ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు

నాగార్జునసాగర్ అమృత్ తెలంగాణ:నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు శనివారం సందర్శించారు. హైదరాబాద్‌లో ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సులో పాల్గొని విజయ విహార్ అతిథి గృహానికి వచ్చిన శ్రీలంక బుద్ధ శాసన మత సాంస్కృతిక శాఖ మంత్రి హెనిడుమ సునీల్ సెనెవికు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు స్వాగతం పలికారు. అనంతరం 22 దేశాలకు చెందిన ప్రొఫెసర్లు, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ నిపుణులు బుద్ధవనం చేరుకున్నారు. ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులకు టిబెట్ సంప్రదాయ పద్ధతిలో వాయిద్యాలతో స్వాగతం పలికారు. బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం మహా స్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు.అనంతరం తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియం ను సందర్శించారు. మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ వారికి వివరించారు. నాగార్జున కొండపై పునర్‌నిర్మించిన అశ్వమేధ యజ్ఞశాల, గౌతమ బుద్ధుని ధాతువులు లభ్యమైన మహాస్తూపం, శ్రీలంక దేశానికి సంబంధించిన సింహల విహారంను సందర్శించారు.

# సరస్వతి శిశు మందిర్లో మున్సిపల్ పాలక వర్గానికి ఆత్మీయ స్వాగతం..



మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులను సన్మానించిన శిశుమందిర్ పాఠశాల యాజమాన్యం



పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా మార్చ్ 28 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని బాగులవాడ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదివి రాజకీయంగా ఎదిగిన మున్సిపల్ పాలక వర్గంలోని తమ విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సత్కరించి అభినందించారు. మున్సిపల్ ఛైర్మెన్, వైస్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి లతో నూతనంగా నిర్మించిన అదనపు గధులను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేయించి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తాము చదువు చెప్పిన పిల్లలు ఉన్నంతంగా ఎదిగినప్పుడు ఆనందపడేవాళ్లలో ముందువరుసలో గురువులే ఉంటారాన్నారు. అప్పటి ప్రధాన ఆచార్జ్ సూర్యనారయణ మాట్లాడుతూ నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన దంపతులు ఇద్దరు శిశుమందిర్ విద్యార్థులు అని చెప్పుకోవడం గర్వాంగ ఉందన్నారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఎదుగుదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ తాము చదువుకునే సమయంలో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యానందించే పాఠశాలలో మొదట సరస్వతి శిశుమందిర్ విద్యానికేతన్ పేరు చెప్పే వారు. అలాంటి పాఠశాలో చదివి ఈ రోజు తమ అధ్యాపకులచే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్తిగా , మున్సిపల్ ఛైర్మెన్ గా పాఠశాలకు తమవంతు సహకారం ఎల్లవేళల ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజూ రాజు, గోపు గోపి, శ్రీకాంత్ యాదవ్, సాదం అరవింద్, గంజి రాజు, ధర్మాజీ గారి రమ్య, అన్నపూర్ణ శివ కృష్ణ, శశాంక్, తదితరులు పాల్గొన్నారు..



నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి,

# బామ్మి బి లో చలివేంద్రం ప్రారంభం



భామ్మి బి లో చలివేంద్రం ప్రారంభించిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బామ్మి బి గ్రామంలో సర్పంచ్ సరస్వతి, ఉపసర్పంచ్ రవి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం సర్పంచ్ మాట్లాడుతూ మండుటెండల్లో ప్రజల దాహార్తి తీర్చడానికి బామ్మి బి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాజల వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# ముజిగి పాఠశాల విద్యార్థులకు భారత రాజ్యాంగ బుక్కులు అందజేత







నిర్మల్ జిల్లా మార్చ్ 28 అమృత్ తెలంగాణ నిర్మల్ మండలంలోని ముజ్జి గ్రామం నందు మాల కుల సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్మల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ చేతుల మీదుగా భారత రాజ్యాంగ బుక్కులు ఇవ్వడం జరిగినది దీనికి నిర్మల్ జిల్లా నుండి మాల కుల సంఘ నాయకులు దౌడ సుభాష్ సిద్ధ సత్యనారాయణ బబ్లు హాజరయ్యారు గ్రామం నందు సర్పంచ్ శ్రీనివాస్ మాజీ సర్పంచులు నాయకులు హాజరయ్యారు భారత రాజ్యాంగ యొక్క బుక్కులు విద్యార్థులకు అందజేసి రాజ్యాంగం యొక్క అవశ్యకత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది విద్యార్థులు మత్తు పానీయాలకు అలవాటు పడి బానిసలుగా మారుతున్న ఈ సమాజంలో అన్నిటికన్నా విలువైన విద్యను అందిపుచ్చుకోవాలని అప్పుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని భారత రాజ్యాంగం చదివినవారికి అన్ని విషయాలు బోధపడతాయని రాజ్యాంగ పఠనంధారా భారత దేశంలో అమలవుతున్న ప్రతి ఒక్క చట్టం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని తప్పుడు పనులు చేయకూడదన్న జ్ఞానం పెంపొందుతుందని తోటి మనుషులతో అధికారులతో ఎలా మాట్లాడాలి అన్న జ్ఞానం కూడా ఉంటుంది అని మెరుగు రాజన్న అభిప్రాయాన్ని తెలియజేశారు ఇప్పటినుండి ప్రతి గ్రామంలో మాల సంఘం నకు మరియు పాఠశాలల యందు రాజ్యాంగ బుక్కులు ఇస్తామని తెలియజేశారు

# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వేదిక బోథ్ నియోజకవర్గం పిప్పిరిలో ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి, 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ఉన్నత అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పకుండా నెరవేరుస్తుంది. ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసే పత్రాలను ప్రజలకు అందిస్తాం అధికారులు సమన్వయం చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కార్యక్రమానికి బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం. ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు వెడమ బొజ్జు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ఉన్నత అధికారులు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌక్ పరిసరాల పరిశీలన.....

## వెంటనే శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి



అంబేద్కర్ చౌక్ పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి,



నిర్మల్ జిల్లా మార్చ్ 28. అమృత్ తెలంగాణ .నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహం చుట్టూ గల పరిసరాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి పరిశీలన చేశారు. ఏప్రిల్ 14 న జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల వరకు మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ వద్ద టైల్స్, గ్రీల్స్, రేలింగ్, ఐ మాస్ లైట్లు, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు, వాటర్ ప్లాంటేషన్, ఏర్పాటు చేస్తామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్నటువంటి వాహన పార్కింగ్ లను, ఫుట్ పాత్ షాప్ పార్కింగ్ లను ఎత్తివేయిస్తామని అన్నారు. ఇక్కడ పర్మినెంట్ గా పోలీస్ పీకేటింగ్ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జరగబోయే అంబేద్కర్ జయంతి గురించి ఏప్రిల్ రెండో తారీఖున దళిత సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వారి వారి సలహాలు సూచనలు తీసుకుంటామని అన్నారు . అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్నటువంటి అపరిశుభ్రతను తొలగిస్తామని అన్నారు. సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ, కౌన్సిలర్ కత్తి నరేందర్, మాజీ కౌన్సిలర్లు ఎలుగు సుధాకర్, కొండ శ్రీధర్, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు కుంటోల్ల వెంకటస్వామి, ఎలుమల రాజేశ్వర్, ముడుసు సత్యనారాయణ, కొంతం మురళీధర్, రంజిత్ కుమార్, ఆకుల రమేష్, మాధస్తు భూమేష్, దొనగరి లక్ష్మణ్, మట్ట గంగాధర్, బక్కూరి రవీందర్, ఈరోల పురుషోత్తం, సూర్య కాంత్ కాంబ్లే , సంద ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





మంచిర్యాల జిల్లా అమృత్ తెలంగాణ:మార్చి 28, 2026: మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలు సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ లను కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదిత మున్సిపల్ బడ్జెట్‌ను ఖరారు చేశారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 25 కోట్ల 80 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 3 కోట్ల 42 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 21 కోట్ల 42 లక్షల రూపాయల గ్రాంట్లు, 90 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 5 లక్షల 95 వేల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని డంప్ యార్డ్‌లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. పాత చెత్తను శాస్త్రీయ పద్ధతులలో వేరు చేసి, పర్యావరణానికి హాని లేకుండా నిర్వహిస్తున్నహొహొవిధానం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పేకాట కేసులో మిస్టరీ...అసలు ఎవరెవరు తప్పించుకున్నారు?

రాయికల్: అమృత్ తెలంగాణ:జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామ శివారులోని మామిడి తోటల్లో పేకాట స్థావరం నిర్వహిస్తున్నారనే గోప్య సమాచారం అందడంతో పోలీసులు శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా దాడి నిర్వహించినట్లు సమాచారం. ఈ దాడిలో సుమారు పదిమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు, ఘటన స్థలంలో నుంచి దాదాపు రూ.31,000 నగదు, నాలుగు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. దాడి సమయంలో ఉన్న వారిలో నలుగురిని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకోగా, మిగతా ఆరుగురు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా,ఈ పేకాట స్థావరంలో పెద్ద మొత్తంలో డబ్బుతో ఆటలు సాగుతున్నప్పటికీ, రాజకీయ ప్రభావం ఉన్న కొందరిని ఉద్దేశపూర్వకంగా తప్పించారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై గ్రామస్థుల్లో చర్చ నడుస్తోంది.

# ఉమ్మడి జిల్లాల వారిగా ఆర్టీసీ సమస్యల పై మూడవ రోజు ఆదిలాబాద్, కరీంనగర్ , ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం..

**ఉమ్మడి జిల్లాల వారిగా తమ నియోజకవర్గాల్లో కొత్త బస్సులు, కొత్త రూట్లు , బస్ స్టేషన్ ల అభివృద్ధి , బస్ ల హాల్టింగ్,బస్ డిపో ల అవసరాలు టాయిలెట్స్ నిర్మాణాల తదితర వాటిపై**

**ముఖాముఖి సమావేశంలో వినతి పత్రాలు సమర్పించిన ఎమ్మెల్యేలు**

**సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశాలపై మంత్రులు, ఎమ్మెల్యేల ప్రశంసలు**

**ప్రజా ప్రతినిధులతో ఆర్టీసీ పై అధికారులు సమన్వయం చేసుకుంటూ సంస్థకు మంచిపేరు తేవాలి..**

**అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - మంత్రి పొన్నం ప్రభాకర్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు,బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అదిలాబాద్ , కరీంనగర్ , ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు..చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియా లో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు.కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి, కోరుట్ల బస్ స్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డా,, సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. మొగిలిపేట ప్రధాన రహదారి పై బస్సులు ఆగేలా చూడాలని కోరారు. మండలాల వారిగా హైదరాబాద్ కి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఆత్మకూరు కి 8 ట్రిప్పులు నడిచేవని ఇప్పుడు 4 మాత్రమే నడుస్తున్నాయని వాటి సంఖ్య పెంచాలని కోరారు.కోరుట్ల పట్టణంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బస్సులు ఆగాలని కోరారు. దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడ కి అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడ కి సిరిసిల్ల ,కోరుట్ల ,జగిత్యాల , మెట్పల్లి డిపో లోనుండి బస్సులు పెంచాలని సూచించారు. వేములవాడ ,చందుర్తి బస్ స్టేషన్ లను మోడర్న్ స్టేషన్లు గా అభివృద్ధి చేయాలని కోరారు. కథలాపూర్ మండలం రాజారాం తండా, కథలాపూర్ కొండాపూర్ వరకు , గంభీర్ పూర్ వరకు వస్తున్న బస్సులను మోత్కూరు , గోవిందపూర్, వరకు సర్వీసులు పెంచాలని కోరారు. చందుర్తి నుండి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుండి బాంబే కి ప్రారంభమైన బస్సుల వల్ల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రుద్రంగి , కొనరావుపేట బస్ స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ లో ఇప్పటికే 1.5 కోట్ల రూపాయలతో నిర్మించమని దానికి మరిన్ని నిధులు కేటాయిస్తే ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. అక్కడే ఉన్న ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. రాచపల్లి - నాగంపేట రూట్ లో బస్సులు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా కి చిరకాల స్వప్నం బస్సు డిపో మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే విజయరమణరావు ధన్యవాదాలు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. పెద్దపల్లి నుండి హైదరాబాద్ ,హనుమకొండ కి కొత్త బస్సులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమ నియోజకవర్గంలో కొమురవెల్లి అధికముగా వెళ్తుంటారని ఓదెల నుండి కొమురవెల్లి కి ప్రత్యేక బస్సు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థ లో ఉన్న సుల్తానాబాద్ బస్ స్టేషన్ ను నిర్మించాలని కోరారు. కరీంనగర్ - బస్ డిపో నుండి శ్రీరాంపూర్ కి బస్సులు వేయాలని కోరారు.రామగుండంలో అప్పట్లో సిటీ బస్సులు ఉండేవని ఇప్పుడు తొలగించడం వల్ల సింగరేణి లో ప్రధాన పట్టణం ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. గోదావరిఖని ఆర్టీసీ ఖరీదైన స్థలంలో డిపో నుండి వేలన్నీ నిర్మించి ముందు వైపు షాపింగ్ మాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. రామగుండం, ఎన్టీపీసీ లలో మినీ బస్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. 15 కొత్త బస్సులు కావాలని కోరారు. జ. నిజాం కాలంలో నిర్మించిన ఆసిఫాబాద్ పురాతన బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫాం సంఖ్య పెంచాలని కోరారు. 5 పల్లె వెలుగు బస్సులు గ్రామాలకు నడపాలని కోరారు. నియోజకవర్గం నుండి వేములవాడ ,కొండగట్టు కి ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. ఆర్టీసీ పెట్రోల్ బంకు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. బోథ్ లో చాలా రూట్ లలో బస్సులు బంద్ అయ్యాయని కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని కోరారు.ఇచ్చోడ బస్ స్టేషన్ 18 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరారు. సిరికొండ ,తలైగూడ , కరంజీ , నిగ్నె , వధురు , కుంతల మీదుగా బస్సులు నడపాలని సూచించారు. 2027 జూన్ లో పుష్కరాలు సమీపిస్తుండటంతో బాసర లో బస్ స్టేషన్ ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు. ఫ్లాట్ ఫామ్ పెంచాలని ,టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఉబెర్ బస్ స్టేషన్ లో సీసీ వేయాలని కోరారు. భైంసా నుండి పోహ్రాద్ బస్సులు నడపాలన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని రోడ్లతో సంబంధం లేకుండా మారుమూల ప్రాంతాల్లో బస్సులు నడపాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ విజ్ఞప్తి చేశారు.

అశ్వారావుపేట లో కవడిగుండ్ల,గుమ్మడవల్లి కి దశాబ్ద కాలం తర్వాత బస్సులు రావడంపట్ల ఎమ్మెల్యే ఆది నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దమ్మపేట బస్ స్టేషన్ శిథిలావస్థ లో ఉండడంతో దానిని 60 లక్షలు మంజూరయ్యాయనీ త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. భద్రాచలం వెళ్లడానికి విజయవాడ కొత్తగూడెం నుండి కాకుండా ఆల్టర్నేటివ్ రూట్ లో బస్సులు నడపాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలో గుండారం మండలంలో రాష్ట్రంలోనే అత్యంత మారుమూల ప్రాంతమని అక్కడ మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు నడపాలని కోరారు. మణుగూరు సింగరేణి ప్రాంతంలో లక్ష జనాభా ఉందని అక్కడ బస్ డిపో కి అదనంగా బస్సులు కావాలని కోరారు. నియోజకవర్గం లో అదనంగా బస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో అదనంగా బస్సులు నడపాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. వైరా నియోజకవర్గం నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉందని అదనంగా బస్సులు వేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు.

మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్ , మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు. కొత్త వస్తున్న బస్సులు ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయి అక్కడకి పంపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో లు ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ , ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డా,, సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి ,మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు , వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మీ ,అనిల్ జాదవ్ , రామారావు పటేల్ ,పాల్వాయి హరీష్ బాబు ,పాయం వెంకటేశ్వర్లు ,రాందాస్ నాయక్ , జారే ఆది నారాయణ, కోరం కనకయ్య ,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు , ఆర్ఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తతో వ్యవహరించాలి.

**దేశంలో ఎన్నో రకాల సైబర్ నేరాల పై పోరాడుతున్న పోలీసు వ్యవస్థ.**

**ఈవారం జిల్లాలో 14 సైబర్ క్రైమ్ ఫిర్యాదుల నమోదు**

**సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది**

**మోసపోయిన వెంటనే 1930 కి సంప్రదించాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**



ఆదిలాబాద్ జిల్లా, అమృత్ తెలంగాణ: మార్చ్ 28 :- భారతదేశంలో సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా ఉన్నాయని వాటిని అధిగమించాలంటే ప్రజలు ప్రతి ఒక్కరికి సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను తెలియజేశారు. ప్రస్తుతం ఆన్లైన్ ఆధారిత బ్యాంకు లావాదేవీలు కొనసాగుతున్న ఆధునిక భారతదేశంలో సైబర్ నేరాలు ఏపీకే ఫైల్స్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెటింగ్ ఫ్రాడ్ అంటూ ఎన్నో రకాలుగా ఉన్నట్లు తెలిపారు. వీటన్నింటి పట్ల ప్రజలు మోసపోయే అవకాశం ఉన్నందున ఒకవేళ ఇలాంటి వాటివి మీ జీవితంలో ఎదురైతే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఒకవేళ ఎలాంటి సందర్భంలోనైనా మోసపోయినట్లయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు లేదా 1930 కు సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగిన ఘటనలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోసపోయిన గ్రహించిన వెంటనే గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నేరాలలో ఎక్కువ శాతం డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులను బురిడీ కొట్టించే సైబర్ని రకాలు వర్క్ ఫ్రం హోం అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ ఆధారిత సోషల్ మీడియా నందు ఈ కామర్స్ పేరుతో దుస్తులు నగలు వివిధ అంశాలలో ఎక్కువ శాతం ప్రజలకు, కొనుగోలు చేసిన వారికి నిరాశే ఎదురవుతుందని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లోన్ ఆప్ ద్వారా లోన్ తీసుకునే వారికి సైబర్ క్రైమ్ నేరగాళ్లు మోసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉన్న డబ్బులు సైతం తస్కరించుకుపోతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నందు ఎదురైన పలు సంఘటనలు పై వివరణ అందజేశారు.

ఇన్స్టాగ్రామ్ నందు 500 కే లాప్టాప్ అంటూ మిగిలిన డబ్బులు ఇంటికి వచ్చిన తర్వాత ఇవ్వాలి అంటూ నకిలీ బిల్లులు చూపిస్తూ బాధితుని వద్దనుండి 2000 రూపాయలను మోసం చేశారు సైబర్ నేరగాళ్లు.

ఇన్స్టాగ్రామ్ నందు విలువైన బహుమతులు అందజేస్తామని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాధితుని వద్ద నుండి విడుదలవారీగా 60 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు తస్కరించారు. తిరిగి వారికి ఎలాంటి బహుమతులు అందజేయలేదు.

తెలియని అప్లికేషన్లను ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవడం వల్ల వారి ఫోన్ డేటా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి తిరిగి బెదిరించే అవకాశాలు, సందర్భాలు ఎదురయ్యాయి అని తెలిపారు.

# కుబీర్ వార సంత వేలం పాట

## 51000 దక్కించుకున్న షేక్ ఎజాజ్......



కుబీర్ మార్కెట్ వేలంపాటను దక్కించుకున్న షేక్ ఎజాజ్ ను సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా మార్చ్ 28 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని కూరగాయల మార్కెట్, వ్యాపార వాణిజ్య పరంగా ప్రతి గురువారం జరగబోయే వారసంతను ఈ రోజు కుబీర్ గ్రామంలోని గ్రామపంచాయతీలో వేలంపాట పాడగా అక్షరాల రెండు లక్షల యాభై ఒక వేల రూపాయలకు గ్రామంలోని (రూ. 251000) షేక్ ఎజాజ్ దక్కించుకాగా పంచాయతీ సెక్రెటరీ జాదవ్ మాధవ్, సర్పంచ్ కందూర్ బడా సాయినాథ్, ూజీఔ=జ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి, పాలకవర్గం, గ్రామస్తులు షేక్ ఎజాజ్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంజా ప్రకాష్ ,వార్డు మెంబర్లు భాగ్యశ్రీ నాగేష్,గొరేకర్ లక్మి సురేష్ ముచ్చిండ్ల విఠల్, ఈసాఖాన్,గ్రామస్తులు గోరేకర్ సంతోష్,మేర సతీష్ , నారాయణ పటేల్,అబ్దుల్ వహీద్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల సాధికారతకు ఆత్మరక్షణ శిక్షణ ఒక గొప్ప వేదిక: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఆపద సమయాల్లో ధైర్యంగా తలపడేలా, వారి రక్షణకు వారే పూనుకునేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆత్మరక్షణ శిక్షణ' కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడం పట్ల శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఎదురయ్యే అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కోవడానికి బాలికలకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 130కి పైగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో సుమారు మూడు నెలల పాటు ఈ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పి.ఎం. శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలల్లో అత్యధికంగా 72 సెషన్ల పాటు, ఇతర ఉన్నత పాఠశాలల్లో 33 సెషన్ల పాటు నిపుణులైన శిక్షకుల ద్వారా మెళకువలను నేర్పించినట్లు వివరించారు. విద్యార్థినులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, 'ధైర్యే సాహసే లక్ష్మీ' అన్న నినాదంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా బాలికలు ఆకస్మిక దాడుల నుండి తమను తాము కాపాడుకోవడమే కాకుండా, పరిసరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండే అవగాహనను పొందారని ఆయన అన్నారు. విద్యార్థినుల నుంచి వచ్చిన విశేష స్పందనను చూస్తుంటే, భవిష్యత్తులో వారు ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తిని సాధించారని నమ్మకం కలుగుతోందని, బాలికల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం దోహదపడతాయని కలెక్టర్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసెంబ్లీ హాలులో గౌరవ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆర్టీసీ సమస్యలపై నిర్వహించిన సమావేశానికి గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయ్యారు.





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... బోథ్ మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బోథ్ నియోజకవర్గంలోని అన్ని గిరిజన గ్రామాలకు ఆర్టీసీ సేవలు కనెక్టివిటీ చేయాలని, అదేవిధంగా ఇచ్చోడ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, రెస్ట్ రూంలు, త్రాగు మరియు మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో మేజర్ రిమోట్, కనెక్టివిటీ గ్రామాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# షెడ్యూల్డ్ కులాల యువత నుండి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

**జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్**




మంచిర్యాల జిల్లా అమృత్ తెలంగాణ:మార్చి 28, 2026: 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కలముల కార్యకరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆమోదిత మొదటి విడత పథకాల కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. ద్విచక్ర వాహన లక్ష్యం 185 యూనిట్లకు గాను 608 దరఖాస్తులు, ఈ.వి. త్రిచక్ర వాహనం (సరకు/ప్రయాణికుల రవాణా) లక్ష్యం 91 యూనిట్లకు గాను 838 దరఖాస్తులు, వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం లక్ష్యం 19 యూనిట్లకు గాను 73 దరఖాస్తులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

# సంపూర్ణ ఆరోగ్యవంతుడే అసలైన ధనవంతుడు




బోనకల్ అమృత్ తెలంగాణ: ఒకప్పుడు కోట్లాది రూపాయల ఉంటే ధనవంతులని నేడు పూర్తి ఆరోగ్యవంతంగా ఉండటమే నిజమైన ధనవంతులని ఖమ్మం కు చెందిన ప్రముఖ శ్రీరక్ష హాస్పిటల్ యజమాని ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోనే బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్య యాత్ర నిర్వహించారు. తొలుత రావినూతల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఆరోగ్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గోంగూర వెంకటేశ్వరరావు ప్రస్తుత కాలంలో బీపీ, షుగర్, లివర్, కిడ్నీ వ్యాధులు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు.

ఈ నాలుగు రోగాల పట్ల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. నేడు ఆరోగ్యానికి ఉన్నంత విలువ డబ్బుకు లేదన్నారు. కానీ కొంతమంది డబ్బే ప్రదానం అనుకుంటున్నారని, కోట్లాది రూపాయల ఉన్నవారు కూడా రోగాల బారిన పడి మృతి చెందుతున్నారన్నారు. డబ్బు ఉంటే ఏదైనా చేయవచ్చనే భావన సరైంది కాదన్నారు. రోగాలు రాకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అవి ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రధానంగా వ్యవసాయానికి ఉపయోగించే గడ్డి మందును ప్రభుత్వం వెంటనే నిషేధం విధించాలని ఆయన కోరారు. కుటుంబాలలో కలతలు వచ్చిన సమయంలో కొంతమంది క్షణికావేశంతో ఈ గడ్డి మందు తాగుతున్నారని తెలిపారు.

ఎక్కువగా ఆసుపత్రులకు వచ్చేవారు ఈ గడ్డి మందు తాగిన వారే వస్తుండటం విశేషం. అందువల్ల ప్రభుత్వం మానవజాతికి అత్యంత ప్రమాదకరంగా మారిన గడ్డి మందును నిషేధించాలని ఆయన కోరారు. ప్రజలలో ఆరోగ్య పై చైతన్యం కలిగించేందుకే శ్రీ రక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుయక్ష హాస్పిటల్ సీనియర్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ నేడు ఆరోగ్యమే మహాభాగ్యంగా మారిపోయింది అన్నారు. తొలుత ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భూక్య బద్రు నాయక్ ఉపసర్పంచ్ దొండపాడు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం మండల కమిటీ సభ్యులు గుగులోత్ నరేష్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, బిజెపి జిల్లా నాయకులు తాళ్లూరి సురేష్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు జోనిబోయిన గురవయ్య, కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్, శ్రీ రక్ష హాస్పిటల్ వైద్యులు సాత్విక్, అఖిలేష్, ల్యాబ్ టెక్నీషియన్లు తరుణ్, కిరణ్ సిబ్బంది పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ సీసీఐ గోదాంలో అగ్నిప్రమాదం



కొత్తూరు అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా నంది గామ మండల కేంద్రం వీర్లపల్లి రోడ్డులోని శ్రీకృష్ణ సీసీఐ గోదాంలో శనివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా చెలరేగిన మంటలతో పత్తి పూర్తిగా దగ్ధమై పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సీసీఐ సర్టిఫైడ్ చేసిన శ్రీకృష్ణ పరిశ్రమకు సంబంధించిన గోదాంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని భారీమొత్తంలో నిల్వ ఉంచారు. ఈ క్రమంలో శనివారం ఒక్కసారిగా మంటలు అంటుకుని పత్తి మొత్తం దగ్ధమైంది. వెంటనే గోదాం నిర్వాహకులు పోలీసులకు, ఫైర్‌స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ, సీఐ ప్రసాద్ పరిశీలించారు. అయితే, గోదాంలో పవర్ సరఫరా లేదని, రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం నేపథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగి ఉండొచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. సీసీఐ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

ఈ ప్రమాదంలో సుమారు రూ. 60కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి కౌన్సిలర్ సాయం



అచ్చంపేట. అమృత్ తెలంగాణ: పట్టణంలోని సాయి నగర్ కాలనీలో అనుకోకుండా జరిగిన అగ్నిప్రమాదంలో రూ. 2 లక్షలు నగదు, మూడు తులాల బంగారు నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోయి, రాములు శాంతమ్మ కుటుంబం తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సాయి నగర్ కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ బాధితులకు అండగా నిలిచారు. శనివారం ఇంటి నిర్మాణం కోసం 30 బస్తాల సిమెంట్, 50 కిలోల బియ్యం, చాప 2 రగ్గులు, 5 చీరలు వారికి అందజేశారు. సిలిండర్ పేలి అగ్నిప్రమాదం జరగడంతో రెవెన్యూ అధికారులతో పంచినామా నిర్వహించారు. భారత్ గ్యాస్ నిర్వాహకులు అధికారులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. నూతనంగా గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వాలన్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సానుకూలంగా స్పందించినట్లు బాలరాజు తెలిపారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి


అచ్చంపేట. అమృత్ తెలంగాణ: ఈనెల 30వ తారీఖున చారగొండ మండలంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం ఏమిరెడ్డి పల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాలను సందర్శించారు. కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్. మల్లేష్ మాట్లాడారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టని రద్దుచేసి వి బి జి రాంజీ బిల్లును తేవడం కూలీలా నోట్లో మట్టి కొట్టినట్లేనని అన్నారు. వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మూడు వారాల నుండి కూలీలు పనిచేస్తున్న ఇంతవరకు డబ్బులు రాలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కూలీలు బాలకృష్ణయ్య, తిరుపతమ్మ, చిన్నమ్మ, సువర్ణ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హెూస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హెూస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్ప్ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫైమ్ షో ఎంటెర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com